RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 241 బుధవారం, జనవరి 14 2026, పేజీలు - 8 వెల : 3/-




# ఈ నెల 18న కేబినెట్ భేటీ

## - సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహి ంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఈ నెల 28న ప్రారంభం కానుండటంతో సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు తెలిసింది. 18న ఉదయం ఉమ్మ డి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్? రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్? పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకలకు సీఎం హాజరవుతారు. అదే రోజున సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటారు. ఆపై 5 గంటల తర్వాత కేబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. కీలక అంశాలపై చర్చలు : 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి హైదరాబాద్?కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్?కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు సమాచా రం. ప్రధానంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశం ఉంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనుండటంతో అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్? రూపుకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. రైతు భరోసా నిధుల విడుదల, హ్యామ్? రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. 30 లక్షల మంది వస్తారని అంచనా : మేడారం మహాజాతర నిర్వహణలో ఆర్టీసీ ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. ఇంకో రెండు వారాల్లో మహా జాతర ప్రారంభం కానుంది. కాగా ఈ జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఆర్టీసీకి నిధులను కేటాయించింది. కిందటి సంవత్సరం జాతరలో సుమారుగా 20 లక్షల మంది భక్తులు ఆర్టీసీలో ప్రయాణించారు. ఈ సంత్సరం 30 లక్షల మంది వరకూ వస్తారని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. 14 వేల మంది సిబ్బంది : గత సంవత్సరం జారత కోసం 3,500 బస్సులను ఉపయోగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అదనంగా 500 బస్సులను ఏర్పాటు చేశారు. ఈ నాలుగు వేల బస్సులు ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్?, కరీంనగ్, నిజామాబాద్? జిల్లాల్లోని 51 పాయింట్ల నుంచి బస్సులు నడిపించనున్నారు. ఈ నెల 25 నుంచి ఆయా ప్రాంతాల నుంచి సర్వీసులు ప్రారంభం కానున్నాయి. దీనిలో మొత్తం 14 మంది సిబ్బంది సేవలు అందించనున్నారు. హైదరాబాద్? నుంచి ప్రత్యేకంగా ఏసీ బస్సులను ఏర్పాటు చేయనున్నారు. అయితే వాటికి ఆన్?లైన్? రిజర్వేషన్? సదుపాయం కల్పించలేదు. రద్దీకి అనుగుణంగా సర్వీసులను సిద్ధం చేయనున్నారు. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం : అన్ని శాఖల సమన్వయంతో మేడారం జాతరను విజయవంతం చేస్తామని వరంగల్ ఆర్ఎం డి. విజయభాను పేర్కొన్నారు. ఈ నెల 23న మేడారంలో బస్? పాయింట్ ప్రారంభించే అవకాశం ఉందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. సిబ్బందికి విడతల వారీగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్‌లోకి కవిత ఎంట్రీపై

# పీసీసీ చీఫ్ క్లారిటీ



హైదరాబాద్, జనవరి 13: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారం టూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.గెలిచే అభ్యర్థులకే టికెట్‌సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# మున్సిపల్ పోరుకు రంగం సిద్ధం

## - 51.92 లక్షల మందితో తుది ఓటర్ల జాబితా విడుదల




హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. పట్టణ ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్న వారి వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. మొత్తం 117 మున్సిపా లిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఓటర్ల తుది జాబితా ను అధికారులు విడుదల చేశారు. తాజా లెక్కల ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 51,92 220 గా నమోదైంది. ఇందులో మహిళా ఓటర్లు 25,37,136 మంది కాగా, పురుష ఓటర్లు 26,54,453 మంది ఉన్నారు. ఇతరులు 631 మందిగా తేలింది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు వేగవంతం చేసింది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షలు నిర్వహిం చిన ఎన్నికల సంఘం, జనవరి 13న (మంగళవారం) పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితాను విడుదల చేయనుంది. అనంతరం, ఈ నెల 16న ఫోటోలతో కూడిన పూర్తి స్థాయి ఫైనల్ ఓటర్ లిస్టును ప్రజలందరికీ అందుబాటులో ఉంచను న్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే ఎస్సీ, ఎస్టీ రిజర్వేష న్ల ఖరారు కానున్నాయి. మరోవైపు, ఎన్నికల ప్రచారానికి సం బంధించి కూడా కఠిన నిబంధ నలను ఎన్నికల సంఘం ప్రక టించింది. రాజకీయ పార్టీలు తమ 'స్టార్ క్యాంపెయినర్ల' జాబి తాను ముందే సమర్పించాలని ఆదేశించింది. గుర్తింపు పొందిన పార్టీలకు 20 మందిని, రిజిస్టర్ అయిన ఇతర పార్టీల కు 5 గురు స్టార్ క్యాంపెయినర్లను మాత్రమే అనుమతిస్తారు. ప్రచార ఖర్చుల నిబంధనలు కఠినంగా ఉన్నాయి. కోసం చేసే ఖర్చును నేరుగా అభ్యర్థి ఖాతాలోనే జమ చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

## విజయవాడ రహదారిపై

## 4 లక్షల వాహనాలు

హైదరాబాద్ : సంక్రాంతి పండుగ సెలవులు ప్రారంభమ వడంతో యాదాద్రి పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ వాహన రద్దీ ఏర్పడింది. నగరాల్లో పనిచేసే వారి బృందా లు కుటుం బాలతో కలిసి సొంత ఊళ్లకు చేరుకునేందుకు బయలుదేరడంతో హైదరా బాద్ నుంచి విజయవాడ దిశగా వాహనాల వరుస కిలోమీటర్ల దూరం వరకూ కొనసాగుతోంది. పెదకాపర్తి, చిట్యాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నత్తనడకన కదులుతోంది. భోగి, సంక్రాంతి పండుగల కారణంగా రాబోయే రెండు రోజుల్లో ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధి కారులు అంచనా వేస్తున్నారు. గత నాలుగు రోజుల్లోన రెండు లక్షలకుపైగా వాహనాలు పంతంగి టోల్‌గేట్ ద్వారా ప్రయాణించినట్లు అంచనా. టోల్ సిబ్బంది అదనపు లేన్లు తెరిచి వాహనాలను క్లియర్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఊళ్లకు చేరాలనే ఆత్రతలో బయలుదేరిన వాహనదారులతో

# బ్రిడ్జ్ పైసలు నేను తెచ్చిన

## - వాగ్వాదానికి దిగిన ఈటల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా: మేడ్చల్ జిల్లాలోని మచ్చబొల్లారంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం వేడుక కన్నా ఘర్షణకు వేదికగా మారింది. కార్యక్రమానికి హాజరైన బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య తీవ్ర మాటల యుద్ధం జరిగింది. వంతెన పనులకు అవసరమైన నిధులు ఎవరు తెచ్చారనే విషయంపై ఇద్దరు నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. నిధులు తమ పార్టీ కృషితోనే లభించాయని ఒకరిపై మరొకరు వాదించడంతో వాగ్వాదం తీవ్రరూపం దాల్చింది. కొంతసేపు ఇద్దరి అనుచరుల మధ్య తోపులాట కూడా చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తం కావడంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను విడదీసి శాంతింపజేశారు. ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో ఈటల రాజేందర్ ఆగ్రహంతో కార్యక్రమం నుండి బయటకు నడుచుకుంటూ వెళ్లిపోయారు. ఒక అభివృద్ధి కార్యక్రమం రాజకీయ ద్వేషాల వేదికగా మారిన ఈ ఘటన, బీజేపీ--బీఆర్ఎస్ నేతల మధ్య ఉన్న ఉద్రిక్తత మరలా బయటపడినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సంఘటనతో మచ్చబొల్లారంలో కొద్ది సమయానికి గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.

## ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకున్న

# పోస్టులపై సిట్ ఏర్పాటు



హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఒక మంత్రి, అలాగే ఓ మహిళా ఐఏఎస్ అధికారిణిపై సోషల్ మీడియాలో అవమానకరమైన పోస్టులు వైరల్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత గంభీరంగా స్పందించింది. ఈ కేసులను పూర్తిగా విచారించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు 8 మంది సభ్యులతో కూడిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ఏర్పాటు అయింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ దర్యాప్తు బృందాన్ని నడిపించనున్నారు. సోషల్ మీడియా పోస్టుల మూలం, ఉద్దేశం, బాధ్యులపై చర్య వంటి అంశాలను సిట్ పరిశీలించనుంది. మార్ఫ్ చేసిన ఫోటో కేసు నారాయణపేట పోలీసు స్టేషన్‌లో నమోదైంది. 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను మార్చి పోస్ట్ చేశారని కావలి వెంకటేశ్‌ను పోలీసులు గుర్తించారు. కాంగ్రెస్ నేత గుల్ల నరసింహ ఫిర్యాదు మేరకు ఈ ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఇక్కడితో ఆగకుండా మరో పెద్ద ఫిర్యాదు కూడా వచ్చింది. ఓ మంత్రి మరియు మహిళా ఐఏఎస్ అధికారిణి మధ్య అనైతిక సంబంధాలున్నాయని, ఆమెకు ప్రత్యేకమైన పోస్టింగ్ ఇస్తున్నారని తప్పుడు వార్తలు పలు చానెళ్లు, యూట్యూబ్ ఛానెళ్లు, సోషల్ అకౌంట్లు ప్రచారం చేశాయి. ఐఏఎస్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్ దీనిపై ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలు ప్రభుత్వ ఉద్యోగుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని అసోసియేషన్ పేర్కొంది. ఈ విషయంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత రాజకీయాలపై ఆసక్తి తగ్గిపోయిందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు వ్యక్తిగతంగా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం ఈ కేసులను వేగంగా పూర్తి చేసి దోషులకు శిక్ష ఖాయం చేస్తామని సంకేతాలు ఇస్తోంది.

## చైనా మంజా అంశంపై తెలంగాణ రాష్ట్ర

# మానవ హక్కుల కమిషన్ సీరియస్



హైదరాబాద్ జనవరి 13: చైనా మంజా విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. దీనిపై ఫిబ్రవరి 26లోగా పూర్తి నివేదిక సమర్పించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను ఎ=జ ఆదేశించింది. తెలంగాణాలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబర్ 30న దాఖలైన ఈ పిటిషన్‌లో.. చైనా మాంజా పూర్తిగా నిషేధించాలని, విక్రయాలు, ఉపయోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చైనా మాంజా వల్ల తీవ్రమైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. కీసరలో జశ్వంత్ రెడ్డి అనే ఓ బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు, షమ్షేర్‌గంజ్‌లో జమీల్ అనే వ్యక్తి మెడచుట్టూ లోతైన కోతపడి సుమారు 22 కుట్లు పడ్డాయి. ఈ మాంజా గాజు లేదా మెటల్ కోటింగ్‌తో తయారవుతుంది. దీనిని పతంగుల పోటీల్లో ఉపయోగిస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైనది అని పిటిషనర్ విన్నవించారు. చైనా మాంజాపై పూర్తి నిషేధం అమలు చేయాలని.. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో దీని అమ్మకాలపైనా చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరుతున్నారు. కాగా.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై దాడులు చేసి, రూ. 1.24 కోట్ల విలువైన స్టాక్ సీజ్ చేశారు. 143 మందిని అరెస్ట్ చేశారు.

## సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు

# ప్రజలతో మమేకమై




తిరుపతి, జనవరి 13 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత గ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. క్రీడల్లో విద్యార్థుల ఉత్సాహం. నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. పరదాల సంస్కృతికి భిన్నంగా. పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణ. ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాపాలనకు నిదర్శనంగా కార్యక్రమం. అధికారులకు ఆదేశాలు. ప్రజల నుంచి తీసుకున్న వినతి పత్రాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి నేరుగా వినడంపై సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేశారు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** సంక్రాంతి అంటే మనకు గుర్తుకు వచ్చేవి సంక్రాంతి ముగ్గులేనని, అలాంటి సంక్రాంతి సంబరాలు తమ గ్రామంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ లో నిర్వహించిన పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేశారు. తమ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడంతో పండగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ విఘ్నేష్, గ్రామస్తులు ఉప్పరిపల్లి రవి, ఉప్పరిపల్లి మహేష్, నర్సింహులు, సత్తయ్య, జితేందర్, రాములు, శివ శంకర్, కోర్పుతి కుమార్ లతో కలిసి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## సీ2 తెలంగాణ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//**సీ2 తెలంగాణ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ సర్పంచ్ ప్యాట సరిత మహేష్ ఆవిష్కరణ చేశారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామ సర్పంచ్ ప్యాట సరిత మహేష్ మంగళవారం గ్రామపంచాయతీ వద్ద సీ2 తెలంగాణ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం ప్రజలకు వాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. సీ2 తెలంగాణ న్యూస్ మునుముందు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో సీ2 తెలంగాణ న్యూస్ రిపోర్టర్ అల్లం యాదగిరి, ఉప సర్పంచ్ వజ్జె పెంటయ్య, సంతోష్ చారి, లింగం,అశోక్ ,మల్లయ్య ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## అభ్యంతరాలు, సూచనల కొరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నెంబర్ 1362/ టీఎస్ ఈసీ- యు ఎల్ బి ఎస్/ 2026, తేదీ 7 జనవరి 2026 ప్రకారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ముసాయిదా పోలీస్ స్టేషన్ల జాబితా తయారుచేసి 13 జనవరి 2026 రోజున అభ్యంతరములు మరియు సూచనలు కొరకు ప్రకటించనైనదని మున్సిపల్ కమిషనర్ యోగేష్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ అభ్యంతరాలు, సూచనల కాపీలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నోటీసు బోర్డులపై మరియు పురపాలక సంఘం కార్యాలయంలో ఉంచడం జరిగిందని ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు తెలపాలని, సూచనలు కూడా ఇవ్వాలన్నారు.ద

## బీజేపీ పార్టీ లో చేరినా యువకులు



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కుక్కునూరు పల్లి మండల శాఖ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయవరం గ్రామం నుంచి యువత పెద్ద ఎత్తునా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజు మరియు మండల కోశాధికారి మలిపెద్ది రమేష్, మండల కార్యదర్శి రాగం రమేష్ యాదవ్, రాయవరం గ్రామం సీనియర్ నాయకుడు ఆత్మారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు దిశ దిక్సూచి

**- సర్పంచ్ సాయి కుమార్ గౌడ్**

**తూప్రాన్ చేగుంట: వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ప్రజల సమస్యల పై రాజీపడకుండా ప్రజా వేదికపై నిలిపి నిజం వైపు నిరంతరం నడుస్తున్న దిశ పత్రిక కు ప్రత్యేక గుర్తింపు లభించిందని వడియారశీ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ అన్నారు . ప్రజాస్వామ్యానికి ప్రాణంగా మారి ప్రజల గొంతుకగా నిలుస్తూ పాలకులను జవాబుదారుల్ని చేసే బాధ్యతను భుజాన వేసుకున్న దిశ పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం వడియరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ పాలక వర్గ సభ్యుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి కుమార్ గౌడ్




మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న దిశ పత్రిక నేడు గ్రామీణ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో దిశ కథనాలు ప్రభావవంతంగా నిలుస్తున్నాయని ప్రజాస్వామ్య విలువలను కాపాడే పాత్రికేయతకు దిశ నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగ రాజు , పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి,వార్డు సభ్యులు శ్రవణ్ , జనార్ధన్ గౌడ్, గియాజ్,అనిల్ యాదవ్,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొనిదిశపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.

## లాల్ బజార్ నివాసి నగేష్ గురు స్వామి మహాపదయంత్ర ముగ్గుంచు వచ్చానా సందర్భంగా గణ స్వాగతం వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ వార్డ్ 7 కు చెందిన మన ఆలయ కమిటీ సభ్యుడు

**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ (**
శీ నాగేష్ గౌడ్ స్వామి గారు సుమారు 1250 కిలోమీటర్ల పవిత్ర పాదయాత్ర చేసికేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకోవడం
అత్యంత గర్వకారణమైన విషయం.
వారి ఈ మహత్తర పాదయాత్ర
భక్తి, నియమం, త్యాగం మరియు ఆధ్యాత్మిక బలానికి ప్రతీక. ఈ గొప్ప కార్యంతో వారు
కాంటోన్మెంట్ వార్డు నెం. 7కు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు.
వారి అచంచలమైన భక్తి
యువతకు, భక్తులకు మరియు సమాజానికి ప్రేరణగా నిలుస్తుంది.
అయ్యప్ప స్వామి వారి మీద
ఆరోగ్యం, శాంతి, శక్తిని ప్రసాదించాలని
మరియు వారి పాదయాత్ర ఫలితంగా
మన వార్డు మొత్తం దైవ ఆశీస్సులతో
సమృద్ధిగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నమన ఆలయ కమిటీ సభ్యుడుశ్రీ నాగేష్ గౌడ్ స్వామి గారు సుమారు 1250 కిలోమీటర్ల పవిత్ర పాదయాత్ర చేసికేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకోవడం



అత్యంత గర్వకారణమైన విషయం.
వారి ఈ మహత్తర పాదయాత్ర
భక్తి, నియమం, త్యాగం మరియు ఆధ్యాత్మిక ఈ గొప్ప కార్యంతో వారు
కాంటోన్మెంట్ వార్డు నెం. 7కు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు.నగేష్ స్వామి,లాల్ బజార్ మహంకాళి ఆలయ కమ్యూటి సభ్యులు ఘనంగా సన్మానం చేశారు
వారి అచంచలమైన భక్తి
యువతకు, భక్తులకు మరియు సమాజానికి ప్రేరణగా నిలుస్తుంది.
అయ్యప్ప స్వామి వారి మీద
ఆరోగ్యం, శాంతి, శక్తిని ప్రసాదించాలని
మరియు వారి పాదయాత్ర ఫలితంగా
మన వార్డు మొత్తం దైవ ఆశీస్సులతో
సమృద్ధిగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాము.
స్వామియే శరణం అయ్యప్ప! ??

## శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1,9,10 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభం

**- కాంగ్రెస్ జెండా కార్యక్రమం నిర్వహించిన నాయకులు**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ లో గల 1, 9, 10 వార్డులలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించి, కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఉదయ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వై. ప్రకాష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు బి. జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, ఏఎంసి డైరెక్టర్



ఏనుగు రవీందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల రామచందర్, రుద్రారం శ్రీధర్, మల్లేష్, ఆనంద్, చాకలి ప్రశాంత్, జయపాల్ రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాతి కి వేరే ఊరు వెళుతున్నారా. మాకు సమాచారం ఇవ్వండి నిఘా పెడతాం: ఎస్ఐ సుభాష్ గౌడ్

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ అవకాశాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని మనోహరబాద్ మండల ఎస్ఐ సుభాష్ గౌడ్ ప్రజలకు సూచించారు. ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఊరికి వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ భద్రపరచుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో మనోహరబాద్ ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.
దొంగతనాల నివారణకు ఎస్ఐ సుభాష్ గౌడ్ సూచనలు

1)ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా లేదా కవరుతో కప్పి ఉంచాలి. మెయిన్ డోర్‌ను లోపల నుంచి లాక్ చేసి, పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.

2)ఊరు వెళ్లేముందు బంగారు, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను బీరువాలో ఉంచకూడదు. బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.




3) విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఇతరులతో పంచుకోవద్దు.

4) బీరువా తాళాలను ఇంట్లో కప్‌బోర్డులు లేదా సులభంగా దొరికే ప్రదేశాల్లో ఉంచకూడదు.

5) ఊరికి వెళ్లే ముందు ఇంటి పక్కనవారికి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. అలా చేస్తే గస్తీ సమయంలో ఇంటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

6) రాత్రి సమయంలో ఇంట్లోని ఏదైనా ఒక గదిలో లైట్ వెలుగుతూనే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.

7) అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరుగుతూ కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

8) మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే విధంగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులూ కవర్ అయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది.

9) చుట్టుపక్కల వారిని ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.

10) ఇంట్లో మహిళలు లేదా వృద్ధులు ఉన్నప్పుడు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని మహిళలు వృద్ధులకు ముందుగా అవగాహన కల్పించాలని మనోహరబాద్ మండల ఎస్ఐ సుభాష్ గౌడ్ కోరారు.

# సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- సీఐ రంగా కృష్ణ**
**- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ అవకాశాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ ప్రజలకు సూచించారు. ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఊరికి వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో తూప్రాన్ సర్కిల్ ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ సూచనలు

1)ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా లేదా కవరుతో కప్పి ఉంచాలి. మెయిన్ డోర్‌ను లోపల నుంచి లాక్ చేసి, పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.




2) ఊరు వెళ్లేముందు బంగారు, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను బీరువాలో ఉంచకూడదు. బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.

3) విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఇతరులతో పంచుకోవద్దు.

4) బీరువా తాళాలను ఇంట్లో కప్‌బోర్డులు లేదా సులభంగా దొరికే ప్రదేశాల్లో ఉంచకూడదు.

5) ఊరికి వెళ్లే ముందు ఇంటి పక్కనవారికి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. అలా చేస్తే గస్తీ సమయంలో ఇంటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

6) రాత్రి సమయంలో ఇంట్లోని ఏదైనా ఒక గదిలో లైట్ వెలుగుతూనే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.

7) అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరుగుతూ కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

8) మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే విధంగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులూ కవర్ అయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది.

9) చుట్టుపక్కల వారిని ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.

10) ఇంట్లో మహిళలు లేదా వృద్ధులు ఉన్నప్పుడు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని మహిళలు వృద్ధులకు ముందుగా అవగాహన కల్పించాలని తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ కోరారు.

# మాజీ సర్పంచ్ పాడే మోసిన

**- ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 13**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని చక్రియాల గ్రామ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి (48) గుండెపోటుతో మృతి చెందారు సోమవారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం సమయం లో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు దీంతో సంగారెడ్డి స్థానిక హాస్పటల్ తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు కిష్టారెడ్డి మృతితో చక్రియాల మరియు మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మంగళవారం కృష్ణారెడ్డి స్వగ్రామం చెక్రియాల గ్రామంలో ఆయన పార్థివ దేహానికి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి తో కలిసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు కృష్ణారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మంచి నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు ఆయన కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు పార్టీ అండగా ఉంటుందని అన్నారు అనంతరం గ్రామస్తులతో కలిసి కృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి వీరి వెంట మండల అధ్యక్షులు శివకుమార్, విజయ్ కుమార్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచుతుంది

**- తూప్రాన్ లో రోడ్డు భద్రత వారోత్సవాలు**
**- సీఐ రంగా కృష్ణ**






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "అరైవ్ అలైవ్ " (అరైవ్ అలైవ్) అనే వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం తూప్రాన్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిదిల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ తెలిపారు,జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ రంగా కృష్ణ పాల్గొని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని పట్టణ వాసులకు వివరించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత మహోత్సవల కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుతమైన వాహన వినియోగంపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని రంగా కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, పట్టణానికి చెందిన కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను వారి తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది.చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతీజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జ్యోతి, ఎస్సై-2 యాదగిరి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కీసర లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- కీసర గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాలరాజ్, నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం కీసర గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిగా సిహెచ్ పావని, రెండో బహుమతిగా జయంతి, మూడో బహుమతిగా కె ఝాన్సీ, నాలుగో బహుమతిగా పి లావణ్య, ఐదో బహుమతిగా పి సాయి చందన ,గెలుపొందడం జరిగింది ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా సేవకులు గుర్రం శ్రీధర్ రెడ్డి , మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి , గుర్రం మల్లారెడ్డి , బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు తటాకం భాను శర్మగారు బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్ , బిఆర్ఎస్ మండల యువత ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాఘవేందర్ గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మెట్టు సతీష్ యాదవ్ , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్ , ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్ , యువత అధ్యక్షులు మెట్టు పరమేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్ డీజే వెంకట్ గుట్ట సాయి నర్సింగ్ భరత్ చింటూ మరియు గ్రామ మహిళలు కలిసి విజయవంతం చేశారు.

# భద్రత ప్రమాణాలు ప్రతిఒక్కరు బాధ్యతయుతంగా పాటించాలి

**- రోడ్డు ప్రమాదాల- నివారణపై గ్రామస్తులకు**
**అవగాహనా : ఎస్ఐ సుభాష్ గౌడ్**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం మనోహరాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో, పోలీస్ సిబ్బందితో కలిసి కుచారం గ్రామ రైతు వేదికలో అరైవ్- అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాలు, తండా ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబ సభ్యులు బాధలను అనుభవాలు,వివరిస్తూ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే కుచారం ఎక్స్ రోడ్ వద్ద తరచూ ప్రమాదాలకు గురయ్యే ప్రాంతం (ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా) కావడంతో, ఈ సమస్యను ఇప్పటికే మెదక్ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా సమావేశాల్లో ప్రస్తావించిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు,ప్రజలు ప్రమాదాల నివారణ కోసం వీలైనంత త్వరగా మిడియన్‌ను మూసివేయాలని మరియు ఇండస్ట్రియల్ రోడ్డుకు సర్వీస్ రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,ఫోర్ విల్లర్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం మద్యం సేవించి నడపడం, హెల్మెట్, సిట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయననే అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మహోత్స వాల ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతయుతమైన వాహన వినియోగంపై పెంపొందించి ప్రమాదాలను తగ్గించడమే రోడ్డు భద్రత మహోత్సవాల ముఖ్య లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు, గ్రామస్తులు, తండా వాసులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ క్యాంపెయిన్ - 2026 కార్యక్రమం



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో యాక్సిడెంట్స్ తగ్గించాలని లక్ష్యంతో ఆవిష్కరించిన "అరైవ్ అలైవ్ క్యాంపైన్-2026" లో భాగంగా తేదీ 13.01.2026 నాడు ఉదయం 10:30 గంటలకు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈసీఐఎల్ లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డిసిపి ఉప్పల్ కె. సురేష్ కుమార్ తన సందేశాన్ని అందించారు, అలాగే ఏసిపి వై. వెంకట్ రెడ్డి కుషాయిగూడ బస్సు డిపో మేనేజర్ వేణుగోపాల్ హాజరై అక్కడికి విచ్చేసిన వారికి అవగాహన కల్పించారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది చొరవ తీసుకొని, ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను అలాగే ఆక్సిడెంట్ బాధితులను పిలిపించడం వలన, వారు ఈ సదస్సులో పాల్గొన్న ఇతర సభ్యులతో వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ట్రాఫిక్ పిఎస్ ఇన్స్పెక్టర్, మౌలాలి పిఎస్ ఇన్స్పెక్టర్ మరియు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ,సిబ్బంది తో పాటు రోడ్ సేఫ్టీ సిబ్బంది, ఆటో యూనియన్, అలాగే పిఎస్ పరిధిలోని వివిధ కాలనీలా పెద్దలు, పాల్గొని విజయవంతం చేశారు. ఈ "అరైవ్ అలైవ్ క్యాంపైన్-2026" కార్యక్రమం జనవరి 13 నుంచి 24 వరకు పది రోజులపాటు నిర్వహించబడుతాయి అని సంబంధిత అధికారులు తెలిపారు.

# బొల్లారంలో ఆర్ యూ బి విస్తరణ పనులకి శంకుస్థాపన చేసిన ఎంపీ ఈటల రాజేందర్, పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిు

**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ ఆల్వాల్ /**వార్డు మెంబర్ల దగ్గర నుండి ఎంపీ వరకు అందరూ ప్రజల ఓట్లతోనే గెలుస్తారు. అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు ప్రజలకు అందుతాయి. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్ల నిలయం. ఇది అదృష్టం మరోపక్క శాపం. ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి అని పార్లమెంట్ లో మాట్లాడి, మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించాం.రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వం షేర్ ఇవ్వకపోయినా, భూసేకరణ చేసి ఇవ్వకపోయినా ఆగిపోతున్నాయి అని మొత్తం నిధులు కేంద్రమే భరిస్తుంది. 23 ఆర్ యూ బి 23 ఆర్ ఓ బి లు పనులు చేయాల్సివుంది. 1993 లో మంజూరు అయినా ఇప్పటికీ కొన్ని బ్రిడ్జిపనులు జరగలేదు. రైల్వే డిపార్ట్మెంట్ చాలా ప్రోయాక్టివ్ గా పనిచేస్తుంది. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, 450 కోట్లు కాచిగూడ, 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ చేశాం. 450 కోట్ల రూపాయలతో చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం చేసుకున్నాం. ఒక్క హైదరాబాద్ లోని రైల్వే స్టేషన్ల కోసమే రెండువేల కోట్లు ఖర్చు పెట్టారు. అందుకే మోడీ గారిని పొగుడుతున్నాం. పోస్టర్ల మీద ఫోటోల కోసం కాదు ప్రజలకు గుండెల్లో స్థానం కోసం నా ఆరాటం ఉంటుంది. నాకు




శత్రువులు లేరు.ప్రజల సంక్షేమమే నా ఎజెండా.రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్, డి ఎమ్. సంతోష్, సీనియర్ డి సి ఎమ్ అనంత్ పవార్, ఏజూతీశీ శ్రీధర్ పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం

-సంక్రాంతి పండుగ వేళ అక్రమ చైనా మాంజా విక్రయాలపై దాడులు
-- నిషేధిత మాంజా సీజ్, కేసులు నమోదు





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అక్రమంగా చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ మేరకు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక బృందాలు స్థానిక మార్కెట్లు, దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో ఓ దుకాణంలో నిషేధిత చైనా మాంజాను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, మాంజాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ,"చైనా మాంజా వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్ర ప్రమాదానికి గురవుతున్నారు అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించింది అన్నారు. నిషేధిత మాంజా తయారీ, నిల్వ, విక్రయాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

సాధారణ నైలాన్ లేదా కాటన్ దారంతో మాత్రమే గాలిపటాలు ఎగరేయాలని, చట్టవిరుద్ధ మాంజా విక్రయాలపై సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. సంక్రాంతి పండుగ పూర్తయ్యే వరకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి, తమ కుటుంబ సభ్యులు, పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకొని చైనా మాంజాకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ కార్యక్రమం





మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ కార్యక్రమన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం , రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి అని ఈ అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకి దమ్మాయిగూడ చౌరస్తానందు నందు... జవహర్ నగర్ లా అండ్ ఆర్డర్ పోలీసు వారు రోడ్డు భద్రతా( అరైవ్ అలైవ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిసిపి మల్కాజ్గిరి శ్రీధర్ సార్, ఏసీపి కుషాయిగూడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.మరియు రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ బాధితులు, స్థానిక కాలనీవాసులు పాల్గొని వారి అనుభవాలు పంచుకొన్నారు. రోడ్డు పై వెళ్ళేటప్పుడు తగిన భద్రతలు పాటించి, సౌకర్యంగా గమ్యాన్ని చేరుకోవాలి అని, రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి అని పోలీస్ అధికారులు తెలిపారు.

# వెంకటాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం లో వెంకటాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో బీసీ సెల్ మండల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ దుర్గం బోయిని కృష్ణ గారి సహాయ సహకారంతో పోటీలు జరిగింది. ముఖ్య అతిథులుగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మరియు సి ఐ వెంకటేశం మరియు ఎమ్మార్వో బాలరాజు ఆర్ఐ గంగాధర్ ఆలయ అర్చకులు విజయ సారథి అఖిలేష్ పాండే స్వామి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది పాల్గొన్నవారు ఉప సర్పంచ్ మహేందర్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం మరియు వార్డ్ మెంబర్లు ఒ సునీత . డి కుమార్. డి కల్పన. మరియు పి శ్రీనివాస రెడ్డి. పి వెంకటేశం. డి పోచన్న. జి లక్ష్మణ్. ఎం సురేష్. జంజిరాల విజయ్ గ్రామ ప్రజలు యువకులు నాయకులుకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాప్రా లో ముగ్గుల పోటీ పరమేశ్వర్ రెడ్డి, స్వర్ణరజ్ శివమణి చే విజేతలకు బహుమతులు ప్రధానం

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా గాంధీ నగర్ మరియు సాయి బాబా నగర్ లో జరిగిన సంక్రాంతి ముగ్గుల(రంగోలీ)పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ - కాప్రా గాంధీనగర్ మరియు సాయిబాబా నగర్ లో సంక్రాంతి పండుగ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,బాటల శ్రీనివాస్ సంక్రాంతి ముగ్గుల పోటీ ఘనంగా నిరావహించారని అభినందించారు. మహిళా సోదరీమణుల ఉత్సాహంతో అధిక సంఖ్యలో పాల్గొనడంతో సంక్రాంతి పండుగ సంబరాలు గాంధీనగర్,సాయి బాబా నగర్ లో కన్నుల పండువగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు గృహజ్యోతి, ఉచిత బస్సు సౌకర్యం,పొదుపు-మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలను కోటేశ్వరులను చేయడానికి బస్సు యజమానులను చేశారన్నారు. గాంధీనగర్ ,సాయిబాబా నగర్ వాసులకు, మహిళా సోదరీమణులకు, యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అతీత్వరలో గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ పునర్ నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ- గాంధీనగర్ మారియో సాయి బాబా నగర్ లో ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ కు ఆడపడు చులకొరకు ముగ్గులపోటీ గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారన్నారు. గాంధీనగర్ మారియో సాయి బాబా నగర్ తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అతీ త్వరలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. రేవంతన్న ప్రజపాలనలో మహిళ సంక్షేమం కొరకు పెద్దపీటవేశారన్నారు. ఈ రోజు జరిగిన ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతగా వ్యవహరించి విజేతలను ప్రకటించానన్నారు. చిన్నారులకు, యువతకు గాలిపటాలందిం చడం జరిగింద న్నారు. భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,కాంగ్రెస్ నాయకులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ కి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి కి, శ్రీ రాకేష్



మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి, మల్లికార్జున్,బటాల శ్రీను,టిల్లు యాదవ్, పడమటి మల్లారెడ్డి, పొట్టు బాబురావ్, సత్యనారాయణ నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఉప్పల వినోద్, మూర్తుజా, నాగరాజు యాదవ్ సాయి యాదవ్, నాగరాజ్ యాదవ్, సతీష్ యాదవ్, ప్రశాంత్ గౌడ్ ఇమ్రాన్,తదితరులు, గాంధీనగర్ మారియో సాయి బాబా నగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు-కాంగ్రెస్ నాయకులు జి బాలయ్య, జి సుధాకర్, బి రాకేష్,జి రాజు,గౌతమ్,ప్రణవ్ సాయి,రఘువీర్, రిత్విక్, ఏసుబాబు,పవన్ తదితరులు మహిళా కాంగ్రెస్ నాయకులు జి లక్ష్మీ, జి మణెమ్మ, అరుణ, ధనలక్ష్మి, బాలమణి బటల శ్రీనివాస,జగదీష్ ముదిరాజ్, సుమన్, కాప్రా



యాదవ్ కి, దామోదర్ చారి కి, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ జి అరుణ్ కిరణ్ కి, గౌతమ్, ప్రణవ్ సాయి లకు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు-కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , మేడ్చల్ జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ శ్రీ పూర్ణయాదవ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, జ్యోతి, బ్రాహ్మచారి,అంబ రెడ్డి, వినోద్, రాము,వెంకటేష్ ,శ్రీకాంత్ ఆరిఫ్,సబుద్దీన్, సునీల్ ,నాని సంతోష్,రాజు,వెంకటేష్,కిరణ్ రామస్వామి, రవి,సాయి కుమార్,రాణి,బాలరాజు సురేష్,లావణ్య,సుబ్బారాజ్, పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నగర అభివృద్ధి నిధులు రూ.1050.00 లక్షలతో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేశారు. రామంతపూర్ వార్డులో రూ. 50 లక్షల నిధులతో వర్షపు నీటి డ్రైనేజీ, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఫతేపురం ఫ్లైఓవర్ వద్ద రూ.60 లక్షలతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంద్రారెడ్డి సర్కిల్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఒక కోటి 20 లక్షల నిధులతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన, 35 లక్షలతో ఇంద్రారెడ్డి చౌరస్తా జంక్షన్ అభివృద్ధి పనులకు, 50 లక్షల నిధులతో ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. గాయత్రి వెంచర్ పార్కులో 40 లక్షల పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, సింగాపురం సర్కిల్ వద్ద 60 లక్షల నిధులతో నిర్మించే వర్షపు నీటి డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. టీచర్స్ కాలనీ నుండి పఠాన్ చెరువు వరకు( మంజీరా పైప్లైన్ రోడ్డు) కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే టీచర్స్ కాలనీలో 40 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. భవాని నగర్ వార్డు నెంబర్ 9 లో 30 లక్షలతో నిధులతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆదర్శనగర్ కాలనీలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో వర్షపు నీటి డ్రైనేజీ మరియు అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మంజుల పైప్ లైన్ రోడ్డు వద్ద 75 లక్షల నిధులతో నిర్మించే బాక్స్ కల్వర్టు కు శంకుస్థాపన చేశారు. మంజీరా పైప్ లైన్ రోడ్డు నుండి మనీ గార్డెన్ వయ గొల్ల వాగు వరకు 60 లక్షల రూపాయలతో నిర్మించే వర్షపు నీటి డ్రైనేజీ కు శంకుస్థాపన చేశారు. సింగాపురం టవర్ వద్ద 40 లక్షల రూపాయలతో నిర్మించే వర్షపు నీటి డ్రైనేజీ కు శంకుస్థాపన చేశారు. రాయల్ ఫాన్స్ అపార్ట్మెంట్ వెనుక 50 లక్షలతో నిర్మించే పార్కు పనుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బుల్కాపురం వార్డులో 80 లక్షల నిధులతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కా శెట్టి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, శంకర్ పల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రకాష్ గుప్తా, గుడిమల్కాపూర్ ఏఎంసి మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అశోక్ కుమార్, నాయకుల కావలి గోపాల్, చేకూర్త గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అడ్వకేట్ ఆనంద్, ఏఎంసి డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి లబ్ధిదారులు లక్షా కుటుంబాలు

**మందుముల పరమేశ్వర్‌రెడ్డి..**
**మరింత మంది కి గృహ జ్యోతి పథకం అందాలి.. స్వర్ణరాజ్ శివమణి**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా ఎస్ టి కాలనీ, నాయక్ నగర్ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సంక్రాంతి గ్రీటింగ్స్ ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అందించారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో గృహ లక్ష్మి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్దిపొందుతున్నా యన్నారు. విద్యుత్ అధికారులు ఏ డి ప్రభాకర్ రెడ్డి,ఏ ఈ సత్యనారాయణ, లైన్‌మెన్ రెహమాన్ కాప్రా సర్కిల్ లోని కాప్రా ఎస్ టి.నాయక్ నగర్ లో పరమేశ్వర్ రెడ్డి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన నూతన సంవత్సర, సంక్రాంతి గ్రీటింగ్స్ ను గృహ జ్యోతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.గృహ జ్యోతి పథకానికి అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివ మణి డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ , డైరెక్టర్ పూర్ణ యాదవ్,ఎస్ టి నాయక్ నగర్ కాలనీ సభ్యులు పార్వతి నాయక్, మధుమతి నాయక్, వల్య నాయక్, చరణ్, పద్మ, అనిత, ఘమ, శాంతి, విమల, లక్ష్మి, బద్రి, తులసి, మోతీ, కాంగ్రెస్ నాయకులు యాదగ్రీర్, మల్లికార్జున్,రాకేష్ యాదవ్, పవన్, బాబు రావు, మల్లా రెడ్డి శ్రీహరి,నరేందర్ గౌడ్, జగదీష్, నాగరాజ్, సతీష్ యాదవ్, సురేందర్ రెడ్డి,సంతోష్, సోమనాథ్, ముర్తజా,సాయి యాదవ్, వినోద్,అశోక్,వెంకట్, సురేష్, అశోక్, జగదీష్,పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ -2026పేరిట ప్రత్యేక ఉద్యమం ప్రారంభం

**- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు.**
**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేసూ గమ్యస్థానాలకు చేరండి. ఇన్స్పెక్టర్ వెంకటేష్**







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తేది 13.1.12026 సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ. రోడ్డు పైన ద్విచక్ర వాహనాలు నడిపే యువత హెల్మెట్ ధరించాలి రాంగ్ రూటు నుంచి ప్రయాణం చేయవద్దు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదు లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయరాదు సిగ్నల్ జంపు చేయరాదు రాంగ్ సైడ్ డ్రైవ్ చేయరాదు హెల్మెట్ వాడాలి రాత్రి పూట నిద్రమత్తులో ప్రయాణం చేయరాదు ట్రాఫిక్ నియమాలు పాటించాలి సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే “అరైవ్ అలైవ్ – 2026” అని, జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత పై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విదిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతకు సహకరించి, క్షేమంగా వాహనాలు నడపుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందనీ అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులుపాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**- ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి ఆర్థిక భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.ఎం. ప్రకాష్ గౌడ్, కేపీ వినయ్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణుల ఐక్యతకు కేంద్రంగా నిలవనున్న ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎం. ప్రకాష్ గౌడ్, జీహెచ్ఎంసీ 132 జీడిమెట్ల డివిజన్ మాజీ వార్డు సభ్యులు కేపీ వినయ్ గౌడ్ తమ సొంత నిధుల నుంచి రూ.1,00,000/- (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు.ఈ మేరకు సంఘానికి డొనేషన్‌ను లిఖితపూర్వకంగా అందజేసి తమ మద్దతును తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు గడేల వెంకటేశ్వర్లు నాయీ, చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ. రేనయ్య నాయీ, మాజీ ప్రధాన కార్యదర్శి కే. పరమేష్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ పాల్గొన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయీ, భాగ్యలక్ష్మి కాలనీ సంఘం అధ్యక్షులు సాయి నాయీ, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, చింతల్ సంఘం అధ్యక్షులు శేఖర్ నాయీ, పయ్యావుల నరేష్ నాయీతో పాటు పలువురు సంఘ సభ్యులు హాజరై నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సమాజ అభివృద్ధికి ఇటువంటి సహకారం మరింత ప్రేరణగా నిలుస్తుందని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు.

# రాజబొల్లారం గ్రామంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి రాజబొల్లారం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న 150మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన తెలంగాణ సంస్కృతిక డీజే కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళల్లో ప్రతిభను వెలికి తీయడానికి ముగ్గులు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మాజీ సర్పంచ్ మండల లక్ష్మీనారాయణ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కురకుల మల్లేష్,భాగ్యమ్మ, హేమలత,నాయకులు కురకుల రమేష్, మహేందర్,బలగిరి వెంకటేష్,శంకర్,పిల్లి బిక్షపతి,బి. రాజు,లక్ష్మణ్,ఎస్.భాస్కర్,దుడ్డు బిక్షపతి,దుడ్డు వెంకటేష్,కుమార్,దొంతి నరేష్,మచెంధర్,మేకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా చుట్టుకుని కోసుకుపోయిన ఏఎస్సై గొంతు



**ఉప్పల్ :** సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజా కారణంగా మరొకరు గాయపడ్డారు. ఉప్పల్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా తగలడంతో ఏఎస్సై నాగరాజు గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావమైన ఏఎస్సైని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్ స్వరూప్ నగర్‌లో ఉంటున్న నాగరాజు నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎగ్జిబిషన్ డ్యూటీ కోసం ఉప్పల్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరిన నాగరాజు సోమవారం సాయంత్రం బయల్దేరాడు. అదే సమయంలో పతంగుల చైనా మాంజా ఆయన మెడకు చుట్టుకుని గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర గాయమై.. రక్తస్రావం జరిగింది. ఇది గమనించిన స్థానికులు ఆయన్ను హుటాహుటిన ఎల్బీనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా కారణంగా ఓ వృద్ధురాలు గాయపడింది. అల్మాస్‌గూడలో రోడ్డుపక్కన యాదమ్మ (70) అనే వృద్ధురాలు నడుచుకుంటూ వెళ్తుండగా కాలికి చైనా మాంజా చుట్టుకుంది. చైనా మాంజా తగలి కాలు కోసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గమనించిన స్థానికులు యాదమ్మను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, చైనా మాంజా ప్రాణాల మీదకు తీసుకొస్తుందని.. దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గుమ్మడిదల లో చివరి నిమిషం వరకు ఉత్కంఠ గా సాగిన క్రీడలు

- హెూరా హెూరీగా కొనసాగిన పోటీలు
- ప్రత్యేకంగా పోటీలను వీక్షించిన రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- అత్యంత వైభవంగా ముగిసిన సిజిఆర్ ట్రస్ట్ ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు
- ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు
- ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిని అభినందించిన ప్రముఖులు















**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్ఫూర్తితో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా కొనసాగి అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో ప్రతి మ్యాచ్ హెూరా హెూరీగా కొనసాగింది. చివరి క్షణం వరకు ఫలితం తేలని స్థాయిలో ప్రత్యర్థి జట్లు నువ్వా నేనా అన్నట్టుగా పోరాడాయి.

సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషులతో పాటు మహిళలకు కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. కబడ్డీ, వాలీబాల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగడంతో క్రీడా ఆవరణ ప్రేక్షకులతో కిటకిటలాడింది. ఈ పోటీలను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి ప్రత్యేకంగా వీక్షించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు జరగడం వల్ల యువతకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఆయన హాజరుతో పోటీలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామి వివేకానంద యువతకు చూపిన మార్గం నేటి తరానికి ఎంతో అవసరమని, క్రీడలతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సరైన దిశ చూపించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడా పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, రెండో బహుమతిగా 30 వేల రూపాయలు, మూడో బహుమతిగా 20 వేల రూపాయలు, నాలుగో బహుమతిగా 10 వేల రూపాయలను అందజేశారు. పోటీల నిర్వహణలో సహకరించిన నిర్వాహకులు, రిఫరీలు, స్వచ్ఛంద సేవకులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటితరం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, మనశ్శాంతి, స్నేహభావం పెరుగుతాయని తెలిపారు. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్ర మాలకు భవిష్యత్తులోనూ అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా పలువురు ప్రముఖులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిని, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల వైపు నడిపించేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వాలీబాల్ పోటీల్లో మైత్రి ఫౌండేషన్ గుమ్మడిదల జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఇంద్రకరణ్ టీం గుమ్మడిదల ద్వితీయ స్థానం, దాచారం టీం తృతీయ స్థానం, యాదవ టీం నాలుగో స్థానంలో నిలిచాయి. కబడ్డీ పోటీల్లో సిఎన్ఆర్ అనంతారం జట్టు ప్రథమ స్థానం దక్కించుకోగా, రైతు సంఘం గుమ్మడిదల రెండో స్థానం, రెడ్డి సంఘం, తెలంగాణ పోలీస్ అకాడమీ మూడో స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో నిర్వహించిన పోటీలకు కూడా మంచి స్పందన లభించింది. స్వామి వివేకానంద జయంతితో పాటు క్రీడా పోటీల నిర్వహణ గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో పండగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో ప్రధానవక్తగా ప్రముఖులు బ్రహ్మం హాజరై యువతకు తన సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, ఎస్పై లక్ష్మీకాంత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసికుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి,కబడ్డీ జిల్లా కన్వీనర్ ముక్తార్ జానీ,వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ, రవీందర్ చారి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్,శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, వేణు, రాజు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టుకు చేరిన జన నాయగన్ సినిమా వివాదం



కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీప్రియులను అలరించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. దీంతో ఆయన సినిమాలకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే విజయ నటించిన చివరి సినిమా జన నాయగన్. ఇది ఆయన ఆఖరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. అంతా సవ్యంగా జరిగి ఉంటే.. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈసినిమా విడుదల కావాల్సి ఉంది. సినిమా విడుదలకు అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి. ముందస్తు బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయి. కానీ చివరి దశలో 'జన నాయగన్ణ సెన్సార్ సమస్యను ఎదుర్కొంది. సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంతో సినిమా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరుకుంది

జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ నిర్మాతలు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిర్వహించిన సింగిల్ జడ్జి బెంచ్ సెన్సార్ బోర్డును సర్టిఫికేట్ జారీ చేయాలని ఆదేశించింది. అయితే, కొన్ని గంటల తర్వాత, మద్రాస్ హైకోర్టు స్వయంగా ఈ ఉత్తర్వుపై స్టే విధించింది. పిటిషన్ పై సరైన విచారణ జరపకుండానే ఈ ఉత్తర్వు జారీ అయిందని హైకోర్టు పేర్కొంది. దీంతో విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఇక ఇప్పుడు నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.'జన నాయగన్ణ సినిమా రాజకీయ కథతో కూడుకున్నదని అంటున్నారు. విజయ్ స్వయంగా సినిమాలను వదిలి రాజకీయాల వైపు మొగ్గ చూపారు. ఈ నేపథ్యంలో విజయ్ పై రాజకీయ కుట్రలో భాగంగా 'జన నాయగన్ణ సినిమాను కలవరపెడుతున్నారని అంటున్నారు. జన నాయగన్ సినిమా విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్.

# పండుగ అందం అంతా ఈ బ్యూటీలోనే



అందాల

ముద్దుగుమ్మ ఆషికా రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండుగ అందం అంతా ఈ బ్యూటీలో కనిపిస్తుంది. లంగా వోణీల అచ్చం తెలుగు అమ్మాయిలా రెడీ తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది.నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది.ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది.ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# హీరోయిన్ అవ్వాలని ఇండస్ట్రీలోకి వచ్చింది



ఇండస్ట్రీలోకి హీరోయిన్ కావాలని వచ్చింది. కెరీర్ మొదట్లోనే చిన్న చిన్న అవకాశాలు అందుకుని ప్రేక్షకులకు దగ్గరయ్యింది. కానీ బుల్లితెరపై యాంకర్ గానే సెటిల్ అయ్యింది. ఊహించని విధంగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ సైడ్ క్యారెక్టర్స్ తోనే నెట్టుకోస్తుంది. ఇంతకీ ఆ అ?మడు ఎవరో తెలుసా..?రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే బుల్లితెరపై తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కానీ నిజానికి ఆమె హీరోయిన్ కావాలనే కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే బుల్లితెరపై తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కానీ నిజానికి ఆమె హీరోయిన్ కావాలనే కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. శ్రీముఖి. ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో కథనాయికగా వచ్చిన ఈ అమ్మడు.. తర్వాత హీరోయిన్ గా అవకాశాలు అందుకోలేకపోయింది. కొన్ని కొన్ని సినిమాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. చివరకు బుల్లితెరపై యాంకర్ గా సెటిల్ అయ్యింది.ఆమె మరెవరో కాదు.. శ్రీముఖి. ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో కథనాయికగా వచ్చిన ఈ అమ్మడు.. తర్వాత హీరోయిన్ గా అవకాశాలు అందుకోలేకపోయింది. కొన్ని కొన్ని సినిమాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. చివరకు బుల్లితెరపై యాంకర్ గా సెటిల్ అయ్యింది.నిజామాబాద్ కు చెందిన శ్రీముఖి.. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. 2010లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాలో బన్నీ చెల్లిగా కనిపించింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. నిజామాబాద్ కు చెందిన శ్రీముఖి.. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. 2010లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాలో బన్నీ చెల్లిగా కనిపించింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ తర్వాత నేను శైలజ మూవీలో రామ్ అక్కగా కనిపించింది. అలాగే లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ మూవీలో చిన్న పాత్ర పోషించింది. తర్వాత అంతగా అవకాశాలు రాకపోవడంతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. టీవీల్లో పలు షోలలో యాంకర్ గా చేస్తూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత నేను శైలజ మూవీలో రామ్ అక్కగా కనిపించింది. అలాగే లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ మూవీలో చిన్న పాత్ర పోషించింది. తర్వాత అంతగా అవకాశాలు రాకపోవడంతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. టీవీల్లో పలు షోలలో యాంకర్ గా చేస్తూ మంచి క్రేజ్ సొంతం చేసుకుందిచాలా కాలంగా టీవీలో యాంకర్ గా కొనసాగుతున్న శ్రీముఖి.. కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న శ్రీముఖి.. ఇటీవల సమంత నటిస్తున్న మా ఇంటి బంగారం సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ లో శ్రీముఖి లుక్స్ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి. చాలా కాలంగా టీవీలో యాంకర్ గా కొనసాగుతున్న శ్రీముఖి.. కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న శ్రీముఖి.. ఇటీవల సమంత నటిస్తున్న మా ఇంటి బంగారం సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ లో శ్రీముఖి లుక్స్ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి.

# ఆ మెగాస్టార్‌ను మళ్లీ చూశా బాస్ రప్ఫాడించారు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వర ప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ఇవాళ (జనవరి 12) ఈ మెగా మూవీథియేటర్లలో అడుగు పెట్టింది. ప్రీమియర్స్ షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటికే రికార్డుల వేట మొదలు పెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ ఈ మెగా మూవీకి భారీ వసూళ్లు వస్తున్నాయని తెలుస్తోంది. అనిల్ రావిపూడి తెరకెక్కించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార హీరోయిన్ గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ మెగా మూవీని నిర్మించారు.కాగా సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా మన శంకరవరప్రసాద్ సినిమాను వీక్షిస్తున్నాను. కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్లకు వెళ్లి మెగా మూవీని ఆస్వాదిస్తున్నారు. అనంతరం ఆ విశేషాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మన శంకరవరప్రసాద్ గారు సినిమాను చూశారు. అనంతరం ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'ఆ స్వాగ్ .. స్టైలూ .. ఆ టైమింగు ..మళ్లీ చూసాం.. నిన్న రాత్రి ఇవన్నీ ఇంతలా ఉంటుంది అని తెలియక నార్మల్‌గా థియేటర్లోకి వెళ్లాం.. ఇప్పుడు పక్కా ప్లాన్డ్‌గా పేపర్స్ తో వెళ్దాం.. అనిల్ రావిపూడి అన్నా.. చిరంజీవి.. వెంకీ మామ సార్ ఆ ఇంటర్వెల్ షాట్.. రఫ్ఫాడించారు' అని రాసుకొచ్చాడు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతంఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మన శంకర వరప్రసాద్ గారు'కు సూపర్ రెస్పాన్స్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' (మీుఖు రాఘ్మఅన్మితీుు ఖుతీుు్రాతీుయిుు +ుతీబ) జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమా, విడుదలైన మొదటి షో నుంచే అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి పండుగ వాతావరణానికి చక్కగా సరిపోతోందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఈ సినిమాలో చిరంజీవి చూపించిన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.చిరు కామెడీ టైమింగ్, ఎమోషనల్ సన్నివేశాల్లో నటన ప్రేక్షకులను బాగా మెప్పిస్తోంది. చాలా కాలం తర్వాత మెగాస్టార్‌ను వింటేజ్ స్టైల్‌లో చూసిన ఆనందం ఫ్యాన్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. చిరంజీవి గతంలోని హిట్ సినిమాలను గుర్తు చేసేలా ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండటంతో థియేటర్లలో విజిల్స్, క్లాప్స్ మారుమోగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రి చిరంజీవి నటించిన ఈ సినిమాను హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో వీక్షించారు. సినిమా మొత్తాన్ని ఎంతో డెలివరీ, స్క్రీన్ ఎనర్జీని రామ్ చరణ్ ప్రత్యేకంగా ప్రశంసించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మెగా ఫ్యాన్స్‌కు ఇది మరింత ఆనందాన్ని కలిగించే విషయం.ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ పవర్‌ఫుల్ క్యామియోలో కనిపించడం మరో హైలైట్‌గా నిలిచింది. ఆయన స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారి ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తూ తన గ్లామర్‌తో పాటు ఎమోషనల్ యాక్టింగ్‌తో సినిమాకు బలమైన ఆధారం ఇచ్చింది.భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమాలో పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు బాగా సరిపోయాయి. ఇప్పటికే పాటలకు మంచి ఆదరణ లభిస్తుండగా, థియేటర్లలో కూడా బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తోంది. రేవంత్, హర్షవర్ధన్, సచిన్ ఖేడేకర్, అభినవ్ గోమటం తదితరులు కీలక పాత్రల్లో నటించి తమ పాత్రలకు న్యాయం చేశారు.

# విభిన్న కథం-శంతో నేను రెడీ

యువ నటుడు హవీష్ హీరోగా అగ్ర దర్శకుడు నక్కిన త్రినాథరావు తెరకెక్కిస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'. కావ్య థపర్ కథనాయిక.



హర్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి పతాకంపై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలపై మంచి హైప్ క్రియేటయ్యిందని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల విడుదలైన టీజర్‌ని గమనిస్తే.. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేసే మధ్య తరగతి ఆంధ్ర యువకుడికీ, ఒక మధ్య తరగతి తెలంగాణ అమ్మాయితో నిశ్చితార్థం జరగడం, రెండు ప్రాంతాల భిన్న నాగరికతల కారణంగా వారిద్దరి మధ్య ఊహించని సంఘర్షణ ఎదురవ్వడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా అనిపించింది.వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిశోర్, మురళీశర్మ, వీటీవీ గణేశ్, గోపరాజు రమణ, హరితేజ, రూపలక్ష్మి తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794